## సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, నవంబర్ 2 : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. బుధవారం రాత్రి శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రారావుకు అక్కినేని సేవా పురస్కారం



ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డా.రామచంద్రారావుకు అక్కినేని సేవాపురస్కారం లభించింది. శుక్రవారం ఆర్కేపురం డివిజన్ చిత్రలేఅవుట్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, శృతి లయ ఆర్ట్స్ అకాడమీ సీల్‌వెల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అక్కినేని నాగేశ్వరావు శతజయంతి ఉత్సవాల్లో నటుడు మురళీమోహన్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొలేటి దామోదర్‌గుప్తా చేతుల మీదుగా వార్డును అందుకుంటున్నట్లు ఆయన తెలిపారు. –ఆర్కేపురం, నవంబర్ 2 :

## ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్టు

కందుకూరు, నవంబర్ 2: వ్యవసాయ పొలాలే లక్ష్యంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలిస్తున ముఠాను అరెస్టు చేసి, వారిపై పీడీ యాక్టును నమోదు చేస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. మహేశ్వరం, కందుకూరు, పహాడీషరీఫ్, ఆదిబట్ల, శంషాబాద్, మొహినాబాద్ ,చేవేళ్ల, మోమిన్ పేట్,పెద్దేముల్,కీసర చుట్టు పక్కల గ్రామాల వ్యవసాయ పొలాల్లో తరుచుగా ట్రాన్స్ ఫార్మర్లు చోరీ జరుగుతుండగా ముఠాను అరెస్ట్ చేశారు..రాజస్థాన్‌కు చెందిన లియాకత్,హర్యానాకు చెందిన మహమ్మద్ సువాలెలు మండల పరిధిలోనికి జేసీబీ మెకానిక్‌లుగా వచ్చి విద్యుత్ ట్రాన్స ఫార్మర్లను దొంగిలిస్తున్నారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వారి వద్ద నుంచి 240కిలోల కాపర్, వైరు రూ, 1.89లక్షలు,స్పెండర్ ప్లస్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్తీలలో ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్

# అభివృద్ధిని చూసి గెలిపించండి

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మేస్థితిలో లేరు
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ, నవంబర్ 2 : తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేసిన పథకాలే మన విజయానికి నాందిగా నిలుస్తాయని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో అనేక రాజకీయ పార్టీలు అసత్య ప్రచారాలను చేసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తుంటారని గుర్తుచేశారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఎంతోమంది అర్హులైనవారందరూ లబ్ధిపొందుతున్న విషయాలను ఓటర్లను నేరుగా కలిసి విన్నవించి ఓట్లను అభ్యర్థించాలని కోరారు. ఈ సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీకి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దారుగుపల్లి రేఖయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, పార్టీ అధ్యక్షుడు నర్సింహ, మాజీ ఎంపీపీ మల్లేశ్, కౌన్సిలర్లు శివారెడ్డి, అరుణజ్యోతి, పత్తిప్రవీణ్‌కుమార్,పత్తి శ్రీకాంత్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ,వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు గణేశ్‌కుమార్, నాగేశ్‌యాదవ్, కో–ఆప్షన్ సభ్యులు మహ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, వివిధ గ్రామాల నుంచి హాజరై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నార్సింగిలో ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

### నిస్వార్థ సేవకుడు ప్రకాశ్‌గౌడ్..

మణికొండ, నవంబర్ 2 : బీఆర్ఎస్ శ్రేణులు వాడవాడలా విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శివపురికాలనీ, ఎంప్లాయీస్‌కాలనీ, సెక్రటేరియట్ కాలనీ, హుడాకాలనీ, భాగ్యలక్ష్మికాలనీల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త తలారి మల్లేశ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని ప్రజలు ఎప్పుడో నిర్ణయించారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ పనిచేస్తే నిస్వార్థ సేవకుడు ప్రకాశ్‌గౌడ్ గెలుపుకోసం ప్రజలంతా సమష్టిగా కలిసి పనిచేయాలన్నారు. మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, కౌన్సిలర్లు కావ్య, వసంత్ చౌహాన్,శైలజ, నవీన్‌కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి, ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, నాయకులు నీలేష్‌ప్రసాద్ దూబే, బాల్‌రెడ్డి, నరేందర్, శ్రావణ్‌కుమార్, ప్రకాశ్, శ్రీకాంత్, లక్ష్మయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కార్యకర్తలు, ప్రజలే నా బలగం

మైలార్‌దేవ్‌పల్లి నవంబర్ 2: రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, ప్రజలే తన బలగమని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్‌లోని బంగారు మైసమ్మ దేవాలయం వద్ద గురువారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. ప్రజల ఆశీర్వాదంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.

### పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి..

బండ్లగూడ, నవంబర్ 2 : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు దోహదపడతాయని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE-CUM-ASST. SESSIONS JUDGE AT: L.B. NAGAR**

**O.S. No. 414 OF 2022**

Between:
Komalla Shankaraiah & Others ... Plaintiffs
AND
Gaddam Laxmamma & Others ... Defendants

**NOTICE**

To,
1. **GADDAM LAXMAMMA,** W/o. Late G.Pentaiah, Age: Major, Occ.: Agriculture,
2. **GADDAM RAVI,** S/o. Late G.Pentaiah, Age: Major, Occ.: Business,

All R/o. Rallaguda Village, Shamshabad Mandal, R.R. District-501 218.

Please take notice that the Plaintiffs herein had filed the above suit seeking the relief of Declaration of Title and Recovery of Possession in respect of the suit schedule property against the Defendants and the said matter is posted to 30-11-2023 for your appearance. It is submitted that along with the above suit, the Plaintiffs filed IA No. /2023 for granting Ad-interim injunction in favour of the Petitioners against the Respondents from alienating the Petition schedule property and the said IA also posted to 30-11-2023.
Hence, you are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized Counsel for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.
Hence, this notice.

(BY ORDER OF THE COURT)

**Sd/- AKULA MAHESH KUMAR**
Advocate
Flat No. 206, Indra Dhanush Apartments,
Beside Axis Bank, Road No.2,
Banjara Hills, Hyderabad-034.
Cell: 98489 33536




కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



మ్యానిఫెస్టోను వివరిస్తున్న మైలార్‌దేవ్‌పల్లి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్



మణికొండలో ఇంటింటికీ ప్రచారంలో గులాబీ శ్రేణులు



నెక్నాంపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న నాయకులు నీలేశ్,లక్ష్మీశ్రీ



ఎంప్లాయీస్‌కాలనీలో ప్రచారంలో పాల్గొన్న నాయకులు